క్లుప్తంగా

రాగిలో సస్యరక్షణతో అధిక దిగుబడులు



ఇద్దివానిపాలెంలో రాగి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కవిటి: రబీ సీజన్‌లో ఆరుతడిపంటలతో సమగ్ర సస్యరక్షణ చర్యలు అవలంబించడం ద్వారా మేలైన దిగుబడులు సాధించవచ్చని సోంపేట వ్యవసాయ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు అన్నారు. ఇద్దివానిపాలెం, చిన్నకర్రివానిపాలెం, పెద్దకర్రివానిపాలెం, బట్టివానిపాలెం తదితర గ్రామాల్లో రబీ రాగి సాగు పంట పొలాల్ని శనివారం పరిశీలించారు. సస్యరక్షణ చర్యలు చేపడితే తెగుళ్ల, పురుగుల బారి నుంచి పంటలను కాపాడుకోగలమన్నారు. రాగి పంటకు అగ్గి తెగులు సోకితే దీని నివారణకు లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా 0.6 గ్రాము ట్రైసైక్లోజోల్ పిచికారీ చేయాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు బెందాళం శ్రీకల్యాణ్, రోహిత్ ఉన్నారు.

లక్ష్యాల మేరకు వీవోఏలు పని చేయాలి

మందస: వీవోఏలకు నిర్దేశించిన లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో పని చేయాలని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు కోరారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పాతపట్నం, మందస, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలాలకు సంబంధించిన ఎంఎస్, ఎఫ్‌పీఓల ఇంటర్నల్ ఆడిట్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక లావాదేవీలు తనిఖీ చేపడతామన్నారు. వీవోఏలు రుణాల రికవరీలు సక్రమంగా చేయాలన్నారు. ఫైనాన్స్ ఏపీఎం సుబ్బయ్యనాయుడు, లీగల్ కోఆర్డినేటర్లు చిట్టిబాబుసాహు, రామచంద్రరావు, శ్రీనివాస్, రామారావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సవర కాంతమ్మ, ఐదు మండలాల అకౌంటెంట్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన కార్యకర్తలు



జనసేన కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ కండువాలు వేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: పెద్దసాన గ్రామానికి చెందిన పలువురు జనసేన కార్యకర్తలు శనివారం టెక్కలిలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త హర్ష ఆధ్వర్యంలో జనసేన కార్యకర్తలు బొడ్డేపల్లి వంశీ, వంకల మల్లేష్, కొర్రాయి వేణుగోపాల్ తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొన్నేళ్లుగా పవన్‌కళ్యాణ్ కోసం జనసేనలో కొనసాగామని అయితే టీడీపీతో జతకట్టడం ఇష్టం లేక ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమ విద్య



మాట్లాడుతున్న శరత్‌బాబు

మందస: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యాసంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు అన్నారు. మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఉత్తమ విద్య అందుతోందన్నారు. జడ్పీహెచ్‌ఎస్‌లలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి అనంతరం మందసలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కళాశాలల్లో మౌలిక వసతులన్నీ సమకూరాయన్నారు. కళాశాలలో తెలుగు, ఒడియా, ఇంగ్లిషు మీడియంలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆయా హెచ్‌ఎంలతో పాటు అధ్యాపకులు బి.ప్రవీణ్‌కుమార్, బబులాసాహు, కె.జానకీరావు పాల్గొన్నారు.

ఏపీఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్‌గా విశ్వనాథం కొనసాగింపు



టెక్కలి: ఆంధ్రప్రదేశ్ విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా టెక్కలికి చెందిన ఉర్జాన విశ్వనాథాన్ని కొనసాగిస్తూ విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన పదవీకాలం ముగియడంతో మరోసారి కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనను డైరెక్టర్‌గా కొనసాగించడంపై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు వాణికు కృతజ్ఞతలు తెలియజేశారు.

పాఠశాల సందర్శన

సోంపేట: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగనన్న గోరుముద్దను సక్రమంగా అందజేయాలని పలాసపురం సర్పంచ్ తడక జోగారావు వంట నిర్వాహకులకు సూచించారు. పంచాయతీ పరిధిలో లక్కవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. నూతనంగా నిర్మాణం అవుతున్న అంగన్‌వాడీ భవనం పనులు కూడా పరిశీలించారు. ఎంపీటీసీ సభ్యుడు పొలాకి వెంకటరమణ ఉన్నారు.

బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలి

● సబ్ కలెక్టర్ నూరుల్ కమర్



హౌసింగ్ అధికారులతో సమీక్షిస్తున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: టెక్కలి నియోజకవర్గం పరిధిలో హౌసింగ్ బిల్లులు అత్యధికంగా పెండింగ్ ఉన్నట్లు లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తక్షణమే వాటిని పరిశీలించి పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించాలని సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ సమక్షంలో శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరితగతిన బిల్లులు చెల్లించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో హౌసింగ్ సమస్యలపై ఆయా ప్రజాప్రతినిధులు మాట్లాడారు. దీంతో రానున్న బుధవారం మరోసారి నిర్వహించనున్న సమీక్షకు పూర్తిస్థాయి వివరాలతో అధికారులు హాజరు కావాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. జగనన్న కాలనీల్లో ఇళ్లతో పాటు మిగిలిన చోట్ల హౌసింగ్ సమస్యలపై తరచూ తన దృష్టికి వస్తున్నాయని గుర్తు చేశారు. మరి కొద్ది రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో హౌసింగ్ సమస్యలు పెండింగ్ కనపడితే సహించేది లేదని హెచ్చరించారు. హౌసింగ్ పీడీ ఎన్.గణపతిరావు, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు బి.మురళీ, కె.గోవిందరావు, ప్రజాప్రతినిధులు ఎం.అప్పారావు, కె.సతీష్, జి.నాగు, కె.అజయ్, ఎస్.జనార్దన్ ఉన్నారు.

ఇంజినీరింగ్ అధికారులపై సభ్యుల ఆగ్రహం



ఇంజినీరింగ్ అధికారులపై ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్ జోగారావు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారుల తీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడాలేని విధంగా పలాస నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. మున్సిపాలిటీ నియోజకవర్గానికి గుండెకాయ వంటిదని అటువంటిది ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, పనులకు హాజరు కాకపోవడం వంటి కృత్రిమ కొరతను సృష్టించి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. 21వ వార్డు కౌన్సిలర్ పప్పల ప్రసాదరావు మాట్లాడుతూ.. మోటార్ల మరమ్మతుల పేరిట ప్రతి మీటింగ్‌లో రూ.పది లక్షలు బిల్లులు పెడుతున్నారని.. అయితే ఒక్కచోట బాగుచేసిన దాఖలాలు లేవన్నారు. బాగు చేస్తే పాతసామాన్లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. పలువురు సభ్యులు అభివృద్ధి, సమస్యలపై మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ.. సమస్యలన్నీ ఇంజినీరింగ్ విభాగం వలన తలెత్తుతున్నాయన్నారు. వారిపై చర్యలకు మున్సిపల్ ఉన్నతాధికారులకు లేఖరాయనున్నట్టు చెప్పారు.

కొత్తమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

నందిగాం: కణితూరులోని కొత్తమ్మతల్లి ఆలయ 21వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశేష పూజలు, పంచామృత అభిషేకం, అర్చనలు, హోమం తదితర కార్యక్రమాలు ప్రసాదరావు శర్మ నేతృత్వంలో నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

బాధ్యతతో కూడిన విధులతోనే గుర్తింపు



అవయవ దాత కిరణ్‌చంద్ తల్లిదండ్రులను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు

సోంపేట: బాధ్యతతో కూడిన విధులే సమాజంలో గుర్తింపునిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోంపేట రోటరీ క్లబ్ 51వ ఆవిర్భావ దినోత్సవాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్తమ ప్రభుత్వ సేవకులను గుర్తించి సన్మానించి, వారి సేవలను కొనియాడారు. సోంపేట పోలీస్ స్టేషన్ రైటర్ రమేష్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు రామినాయుడు, కంచిలి మండల సర్వేయర్ నాగేశ్వరరావు, సామాజిక ఆస్పత్రి అటెండర్ ఢిల్లేశ్వరరావు, ఆరోగ్యశాఖ ఉద్యోగి ఐ.లక్ష్మణరావు, జ్ఞానోదయ గ్రంథాయ నిర్వాహకుడు దూగాన తిరుపతిరావు, సోంపేట పట్టణానికి చెందిన అవయవదాత కిరణ్‌చంద్ తల్లిదండ్రులు మోహన్, కళ్యాణిలను సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంత రోటరీ గవర్నర్ డి.జి.కిశోర్, అసిస్టెంట్ గవర్నర్ దినేష్ కుమార్, రోటరీ ప్రతినిధులు పి.వి. కృష్ణారావు, వుట్ల మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళల భద్రత యాజమాన్యాలదే



మాట్లాడుతున్న పరేష్‌కుమార్

కవిటి: ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న మహిళలకు లైంగికదాడులు తదితర చర్యల నుంచి సమగ్ర రక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత ఆ సంస్థల యాజమాన్యానిదేనని ఇచ్ఛాపురం మండల లీగల్‌సర్వీసెస్ సెల్ చైర్మన్ పి.పరేష్‌కుమార్ అన్నారు. కవిటి ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ పి.రామ్‌జీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం మున్సిఫ్‌మేజిస్ట్రేట్ కోర్టు సీనియర్ న్యాయవాదులు మహిళల హక్కులు, వారిపై జరిగే దాడులకు బాధ్యులైన వారిపై తీసుకునే చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా సామాజిక స్రవంతిలో మహిళల సేవలు, వాటి ఆవశ్యకత చాలా విశిష్టమైనదని లీగల్‌సెల్ చైర్మన్ పరేష్ కుమార్ అన్నారు. సమావేశంలో న్యాయవాదులు సీతయ్యరెడ్డి, బెందాళం వేణు, రమణయ్యరెడ్డి, మురళి, కృష్ణమూర్తి, ప్రేమలతదేవి, భగవాన్‌దాస్ ఉన్నారు.

ప్రతి విద్యార్థి ఓ శాస్త్రవేత్త కావాలి



సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం : ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని, అందుకు ప్రాథమిక దశ నుంచే సాంకేతికపరమైన విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని ఎంఈవో కురమాన అప్పారావు అన్నారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాబిన్ కుమార్ పాఢీ, స్కూల్ ప్రిన్సిపాల్ జి.కె.నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్, నీటి ఆదాపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కలిగిస్తున్న ప్రతినిధులు

సోంపేట: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విద్యుత్ మోటార్లు కలిగిన రైతులు విద్యుత్, నీటి ఆదాపై అవగాహన కలిగి ఉండాలని జె.పాల్ సంస్థకు చెందిన ప్రతినిధులు అన్నారు. జింకిభద్ర గ్రామంలో ఉచిత విద్యుత్‌ను వినియోగిస్తున్న రైతులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు సరైన సమయంలో పంటకు తగ్గ విద్యుత్ వాడకం వలన నీరు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో జె.పాల్ సంస్థ ఫీల్డ్ మానిటర్ గిరిబాబు, సర్వేయర్లు రోజా, శేఖర్, గ్రామస్తులు తామాడ చంద్రశేఖర్, సాహుకారి జాని పాల్గొన్నారు.

మౌలిక వసతులపై దృష్టి సారించాలి



అధికారులతో కలిసి పనులు పరిశీలిస్తున్న నిమ్మన దాస్

సోంపేట:

సోంపేట మేజర్ పంచాయతీలోని జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. జగనన్న కాలనీలో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రసాద్, ఏఈ కమల్, పంచాయతీరాజ్ జేఈ రమేష్, హౌసింగ్ ఏఈ శివరామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్ ఉన్నారు.

ఆరంభమైన కోటి గోవింద నామాల సప్తాహం



ఊరేగింపులో కృపారాణి, భక్తులు

టెక్కలి: గోవింద నామాలతో టెక్కలి పట్టణంలో ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. వెంకటేశ్వర గీతా భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం నుంచి పట్టణంలో కోటి గోవింద నామాల సప్తాహం ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రారంభించారు. స్థానిక వేంకటేశ్వర ఆలయం నుంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ముఖ్యఅతిథిగా ఊరేగింపులో పాల్గొన్నారు. స్థానిక సాయిచంద్రానగర్ వద్ద మార్చి మూడో తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి.

కేంద్ర మాజీమంత్రిని కలిసిన కాళింగ కార్పొరేషన్ చైర్మన్



రామారావును సత్కరిస్తున్న కృపారాణి

టెక్కలి: రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన దుంపల రామారావు శనివారం టెక్కలిలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణిను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామారావును ఆమె సత్కరించారు. జిల్లాలో కాళింగ సామాజికవర్గం స్థితిగతులపై చర్చించారు.

కేంద్ర పథకాలపై ప్రచారం



మాట్లాడుతున్న బాలకృష్ణ

కాశీబుగ్గ: గరుడఖండి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం చేశారు. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణయాదవ్, కన్వీనర్ మామిడి ప్రసాదరావు, మున్సిపల్ అధ్యక్షులు వైశ్యరాజు మోహనరాజు, నాయకులు హరికృష్ణ, శ్రీను, రామారావు, సింగ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

నందిగాం: మద్దిలివానిపేట సమీపంలో జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. టెక్కలి మండలం సత్యవాడకు చెందిన బొచ్చ జోగారావు తన భార్య దేవి, కుమార్తె మునిమిత, కుమారుడు దేవదేశ్యతో కలిసి తన ద్విచక్ర వాహనంపై పలాసలో జరుగుతున్న వివాహానికి వెళ్తుండగా మద్దిలివానిపేట సమీపంలోకి వచ్చే సరికి టెక్కలి నుంచి పలాస వైపు వెళ్తున్న లారీ వీరి వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్‌తో పాటు పడిపోవడంతో దేవికి తీవ్రగాయాలు.. జోగారావుకు, కుమార్తె, కుమారుడుకు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని చూసిన ఎఫ్‌సీ గోడౌన్ సిబ్బంది క్షతగాత్రులకు సపర్యలు చేసి 108 వాహనంలో టెక్కలి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ

నందిగాం: స్థానిక గురుకుల పాఠశాలకు పలాసకు చెందిన ప్రముఖ ఎముకల వైద్యుడు టి.బాలకృష్ణ ఇన్వర్టర్‌ను వితరణ చేశారు. ఇటీవల ఆయన తన స్వగ్రామమైన నందిగాంలో పర్యటించిన సమయంలో స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థినులు ఇక్కట్లు పడుతున్న విషయం తెలుసుకున్న బాలకృష్ణ రూ.30 వేలు విలువైన విన్వర్టర్‌ను గురుకులం ప్రిన్సిపాల్‌కు శనివారం అందజేశారు. అలాగే పాఠశాల బోధన సిబ్బంది గ్రైండర్‌ను వితరణ చేశారు.

రోడ్డుపై పలకలు వేయాలని విజ్ఞప్తి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 13వవార్డు సచివాలయం రోడ్డులో పలకలు వేయాలని స్థానికులు కోరుతున్నారు. న్యూకాలనీలో ఉన్నటువంటి ఈ రోడ్డులో సచివాలయం, తల్లిపిల్లల ఆస్పత్రి, డెంటల్ ఆస్పత్రి, ఆన్‌లైన్ సెంటర్లు, పాలకేంద్రం, దుకాణ సముదాయాలు ఉన్నప్పటికీ రోడ్డు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విశ్రాంత అధ్యాపకుడు తమ్మినాన మాధవరావు తదితరులు కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కార్యకర్తలు



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మంత్రి అప్పలరాజు, నాయకులు

● కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: పెద్దమురహరిపురం పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీకి చెందిన మాజీ సర్పంచ్ కొయ్యిల సుహాసినితో పాటు బత్తిని కాంతమ్మ, గొరకల సీతమ్మ, అర్జి నాగవేణి, ఇల్లు మల్ల లక్ష్మీ, గొకల కపిల్, పి.ఎర్రయ్య, కీలు అప్పన్న, దుంకు రాజేష్, జి.దమయంతి, కె.లక్ష్మీ, జి.రాములమ్మ, రాజేశ్వరితో పాటు సుమారు 20 కుటుంబాలకు చెందిన వారికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. శనివారం గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జగన్‌కే తమ మద్దతు అంటూ.. పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని వారంతా అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, గొరక లవిశ్వనాథం, మాజీ సర్పంచ్ పుచ్చ నాయకన్న ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో చేరండి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటమోహన్

కాశీబుగ్గ: విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని పలాస ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్ అన్నారు. తమ కళాశాలలో క్రమశిక్షణ, అంకితభావం, ప్రణాళికాబద్ధమైన బోధనతో ప్రతిభా ప్రస్థానాన్ని సాగిస్తుందని చెప్పారు. పలాస హైస్కూల్ పదో తరగతి విద్యార్థులతో శనివారం ఆత్మీయ సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వత అమలు చేస్తున్న నాడు–నేడు పథకంతో కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ల్యాబ్‌లు, లైబ్రేరీలు, మినరల్ వాటర్ ప్లాంట్, సువిశాలమైన క్రీడా మైదానం తన కళాశాలలో అందుబాటులో ఉన్నట్టు పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం టి.చిట్టిబాబు, పీడీ తవిటయ్య, అధ్యాపకులు హనుమంతు రామ్మోహనదొర, కొండల మధుబాబు, వాసుదేవరావు, శ్రీనివాసరావు, కేశవరావు, యుగంధర్, ప్రసాదరావు, జయప్రకాష్ ఆచారి, ఝాన్సీ, భవానీ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తే చర్యలు



రోడ్లపై వ్యాపారం చేస్తున్న వాటిని ఖాళీ చేయిస్తున్న పోలీసులు

ఇచ్ఛాపురం: ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించిన వారిపై చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై సత్యన్నారాయణ వ్యాపారస్తులు, దుఖాణాదారులకు హెచ్చరించారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డుని ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను శనివారం తొలగించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులతో ఎస్సై మాట్లాడారు. రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా తలెత్తుతుందన్నారు. వాహనాలు, ప్రజల రాకపోకలకు తీవ్రఅంతరాయం కలుగుతుందన్నారు. వ్యాపారస్తులు వారికి సంబంధించి సరుకులను లోడింగ్ అన్‌లోడింగ్‌లు చేయాలంటే ఉదయం ఎనిమిది గంటలలోపు, లేదా రాత్రి తొమ్మిది గంటల తరువాత చేసుకోవాలని సూచించారు. మిగిలిన సమయంలో ఎవరైన నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహస్తే సంబంధిత వాహనాలను సీజ్‌చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతీ వ్యాపారస్తుడు కూడా అతని షాప్ పరిమితిని దాటి రోడ్లను ఆక్రమించరాదని సూచించారు.

మహిళలు రక్షణ చట్టాలను వినియోగించుకోవాలి

● జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత




మాట్లాడుతున్న ప్రసన్నలత

కోటబొమ్మాళి:మహిళలు రక్షణ చట్టాలను వినియోగించుకోవాలి కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. కోటబొమ్మాళి ఐకేపీ–వెలుగు కార్యాలయంలో ఎంఎంఎస్ కార్యవర్గ సభ్యులు, సీసీలు, సీఎఫ్‌లతో మహిళల రక్షణచట్టాలు–లింగవివక్షత అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. న్యాయస్థానాల్లో మహిళల కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. అలాగే సమాజంలో లింగవివక్షతను రూపుమాపేలా ప్రతిజక్కరూ కృషి చేయాలని, ప్రతివ్యక్తి మహిళలను గౌరవించాలని కోరారు. భ్రూణ హత్యలు నేరమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.లచ్చపాత్రుడు, డీఆర్‌డీఏ అసిస్టెంటుమేనేజర్ శ్రీరాములు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సత్యప్రియ, ఎంపీఎం కె.రాము పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్ల సమావేశం

కంచిలి: ఇచ్ఛాపురం నియోజకవర్గస్థాయి వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్ల అవగాహన సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశాన్ని కంచిలి మండల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో జె చైర్‌పర్సన్, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ పాల్గొంటారు. నియోజకవర్గ పరిధిలో మున్సిపాలిటీతోపాటు నాలుగు మండలాలకు చెందిన 299 మంది పోలింగ్ బూత్ కన్వీనర్లు హాజరౌతారన్నారు. వీరితోపాటు నియోజకవర్గ పరిధిలో పార్టీ ముఖ్య క్యాడర్ అంతా హాజరు కావాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులకు పూజ చేస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడు గ్రామంలో రూ.మూడు లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనలను వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కీలు ఉమాశంకర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సల్ల ప్రవీణ్, గ్రామ నాయకుడు దున్న గణపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ అధికారికి పరామర్శ

కాశీబుగ్గ: ఏపీఎన్‌జీవో ఉద్యోగుల సంఘం పలాస శాఖ కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నీలాపు ఉపేంద్రరెడ్డి రోడ్డు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో పలాస నియోజకవర్గ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కాశీబుగ్గలోని ఉపేంద్రరెడ్డి ఇంటి వెళ్లి శనివారం రాత్రి పరామర్శించారు. పరామర్శలో ఏపీఎన్‌జీలో పలాసశాఖ అధ్యక్షుడు బోనెల గోపాలరావు, ఇరిగేషన్ శాఖ నాయకులు పాట్నూరు శ్రీనివాసరావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు వివిధ సంఘాల నుంచి ఆసపాన మధుబాబు, దాసరి శ్రీనివాసరావు, అంబటి కృష్ణారావు ఉన్నారు.